క్లుప్తంగా

సామాజిక దృక్పథం అవసరం



ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: ప్రతి ఒక్కరికీ సామాజిక దృక్పథం అవసరమని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక సమీకృత బాలికల వసతి గృహానికి కోటబొమ్మాళి మండలం దుప్పిలపాడు గ్రామంలోని స్టార్ గ్రానైట్ యజమాని దిలీప్‌సింగ్ అందజేసిన ఆర్వో ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. సేవ్ వాటర్...సేవ్ ఫ్యూచర్ అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో జి.ప్రసాద్, వార్డెన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సీఐ శంకరరావు

వజ్రపుకొత్తూరు: క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాశీబుగ్గ రూరల్ సీఐ జి.శంకరరావు అన్నారు. మండలంలోని పూండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మండల స్థాయి క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ గురువారం ప్రారంభించారు. యువత ఆన్‌లైన్ గేమ్స్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వై.మధుసూదనరావు, వజ్రపుకొత్తూరు పోలీసు శాఖ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న సీఐ చంద్రమౌళి

నందిగాం: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని టెక్కలి సీఐ ఎస్ఎస్ చంద్రమౌళి సూచించారు. స్థానిక సీతారామ కల్యాణ మండపం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై నందిగాం ఎస్ఐ మహ్మద్ అమిర్ అలీతో కలిసి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించి, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. రహదారులపై అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి హెల్మెట్ రక్షిస్తుందన్నారు. చిన్న పిల్లలు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇవ్వరాదని, మద్యంసేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికావొద్దని సూచించారు.

ఉద్యోగాలకు ఎంపికైన యువకులకు సన్మానం



యువకులను సత్కరిస్తున్న గ్రంథాలయ కమిటీ సభ్యులు

కాశీబుగ్గ: పలాస మండలం బ్రాహ్మణతర్లా భగత్‌సింగ్ గ్రంథాలయంలో ఇటీవల ఉద్యోగాలకు ఎంపికైన ఇద్దరు యువకులను సత్కరించారు. గ్రామానికి చెందిన నెయ్యిల అఖిల్ బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికవ్వగా, పెద్దనారాయణపురం గ్రామానికి చెందిన స్వరాజ్ ఛరణ్‌పండా సైన్యంలో డైరెక్టర్‌గా ఆఫీస్ ర్యాంకుకు ఎంపికయ్యారు. ఇద్దరు శిక్షణ తీసుకుంటూ సెలవుపై ఇంటికి రావడంతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఆర్మీ జవాన్ కుప్పిలి జయంత్, ఆర్మీ జవాన్ సార కుమార్, మామిడి సింహాచలం, మామిడి వెంకటరావు, ఆర్‌జే ఈశ్వరరావు, ఎల్.వేణు, బాలు, ప్రవీణ్, శ్రీను, బ్రాహ్మణతర్లా, నారాయణపురం యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

టెక్కలి రూరల్: స్థానిక చిన్నబజార్ ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చకుడిగా సేవలు చేస్తున్న మధుసూదన పండ కుటుంబానికి అభయాంజనేయ సేవాసంఘం సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. అర్చకుడి కుమార్తె రజితపండాకి బీఎస్సీ నర్సింగ్ చదివేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ, ఆర్థిక సోమత లేకపోవడంతో చదివించలేని స్థితిలో అర్చకుడు ఉన్నట్లు తెలుసుకొని తోడుగా నిలిచారు. ఆమె చదువుకు రూ.77,818 లు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మా ఊరి దేవుడు.. అందాల రాముడు



కాశీబుగ్గ: శ్రీరాముడి వేషధారణలో దర్శణ్ పండా



టెక్కలి: రాములోరి పల్లకీ మోస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ తదితరులు



సంతబొమ్మాళి: దండుగోపాలపురంలో సీతారాములను దర్శించుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, కృపారాణి తదితరులు

టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో శ్రీరామ నవమి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. పల్లెలు, పట్టణాలు అనే వ్యత్యాసం లేకుండా వాడవాడలా వేడుకలు మిన్నంటాయి. చిన్నారులు, పెద్దలు కోదండరాముని కొలిచి, భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. శోభయాత్రలో సీతారాముల విగ్రహాలను ఊరేగించి, భక్తిభావంతో ఉప్పొంగారు. – సాక్షి నెట్‌వర్క్



వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరులో రాముడి వేషధారణలో చిన్నారి ధృవిక్



కంచిలి: శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం



కంచిలి: తలతంపర గ్రామంలో ఉత్సవాలు



టెక్కలి: పల్లకీలో ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు



సోంపేట: రుషికుద్దలో ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు



టెక్కలి: సత్యసాయి మందిరంలో సీతారాముల కల్యాణం చేస్తున్న సేవా సమితి సభ్యులు



సోంపేట: పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



కవిటి: దొంకపుట్టుగలో కొలువైన సీతారాములు



మందస: కొండలోగాంలో విగ్రహాలను ఊరేగిస్తున్న గిరిజనులు



కవిటి: దొంకపుట్టుగలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



టెక్కలి: శంభానవీధిలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు



కాశీబుగ్గ: పలాసలో రాముని దర్శనానికి వేచివున్న భక్తజనం



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో రాములవారిని దర్శించుకుంటున్న జెడ్పీటీసీ నారాయణమ్మ



మందస: సీతారాముల కల్యాణం జరిపిస్తున్న శ్రీత్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి



ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారథిలో పూజలు చేస్తున్న భక్తులు



కోటబొమ్మాళి: ప్రకాష్‌నగర్ కాలనీలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



నందిగాం: షిర్డీసాయి మందిరంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



కవిటి: బొరివంకలో వేడుకల్లో పాల్గొన్న పిరియా సాయిరాజ్ తదితరులు



నందిగాం: కోటిపల్లిలో రాములోరిని దర్శించుకుంటున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

ప్రజలపై దేవుడి ఆశీస్సులు ఉండాలి



పారాయణం చేసినవారిని సన్మానిస్తున్న మంత్రి అప్పలరాజు

- మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆకాంక్షించారు. మండలంలోని బెండి పంచాయతీ మహదేవిపురం గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల్లో గురువారం ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామంలో గత 118 రోజులుగా చేపడుతున్న మహాభారతం పారాయణం ముగియడంతో పారాయణం చేసిన 18 మందిని సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, రామ్మోహన్ దొర, వైస్ ఎంపీపీ తమ్మినేని శ్రావణి, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, ఉప సర్పంచ్ సుశీల, డి.పాపాయ్య తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు



ఈదుపురంలో మట్టిని తరలిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కొంతమంది వ్యక్తులు ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే సహజ సంపదను కొల్లగొడుతూ ఆదాయం పొందుతున్నారు. ఈదుపురం, ధర్మపురం, ఇన్నేశుపేట, తులసిగాం, కొతారీ గ్రామాల్లో పంట పొలాలు, చెరువుల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. మట్టిని తవ్వే ప్రొక్లెయిన్లు, వాటిని తరలించే ట్రాక్టర్లను లీజుకు తీసుకొని ఇటుక బట్టీలు, రియల్ ఎస్టేట్ స్థలాలకు తరలిస్తున్నారు. వాస్తవానికి మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మైనింగ్, రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకోవాలి. వాల్టా చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలకు తప్పనిసరిగా పన్ను చెల్లించాలి. ఈ నిబంధనలేవి పాటించకుండా అక్రమార్కులు వ్యవహరిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందా గత మూడు నెలలుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్‌ను వివరణ కోరగా అక్రమంగా మట్టి తరలించేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు తెలియజేశారు.

ఆసరా సంబరాలు నేడు



ఏపీఎం ప్రసాదరావు

మందస: పట్టణంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు శుక్రవారం నిర్వహించనున్నట్లు సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడతగా మండలంలో 1,577 స్వయంశక్తి సంఘాల్లోని 16,638 మంది సభ్యులకు రూ.9.16 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హాజరవ్వనున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కవిటి: మండలంలోని బొరివంక ఉప విద్యుత్ కేంద్రం పరిధిలోని మాణిక్యపురం ఫీడర్‌లో విద్యుత్ సరఫరా చేస్తున్న గ్రామాలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కవిటి ట్రాన్స్‌కో ఇంజినీర్ నేతాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎమ్మెల్సీ నర్తుకు ఘన సన్మానం



ఎమ్మెల్సీ రామారావు దంపతులను సత్కరిస్తున్న దొంకపుట్టుగ గ్రామస్తులు

కవిటి: మండలంలోని దొంకపుట్టుగ గ్రామంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులను గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, పాండవ శేఖర్, మొగలిపురి సీతారాం తదితరులు పాల్గొన్నారు. అలాగే కంచిలి తహసీల్దార్ ఎస్.హైమావతి తన సిబ్బందితో కలిసి నర్తు రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వజ్జ జీవన్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.అపర్ణ, మండల సర్వేయర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 2న ఒడియా టాలెంట్ టెస్ట్



మాట్లాడుతున్న ఒడియా సంఘ ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: పలాస మండలం తర్లాకోట సచివాలయం సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఎంపీపీ ఒడియా పాఠశాలలో ఏప్రిల్ 2వ తేదీన మండల స్థాయి ఒడిశా టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఏపీఓటీఏ) సభ్యులు తెలియజేశారు. ఈ మేరకు కాశీబుగ్గలో గురువారం సమావేశమయ్యారు. చిన్నారుల్లో నైపుణ్యతను వెలికితీయడానికి ఐదో తరగతి చిన్నారులకు టెస్ట్ నిర్వహిస్తామన్నారు. పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ఒడియా విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఖగేశ్వర దొర, కార్యదర్శి నాగేశ్వర పాత్రో, ఒడియా లీడర్ చక్రపాణి ప్రధాన్, దుర్గాప్రసాద్, కృష్ణచంద్ర, సోమేశ్వర, వైకుంత, చంద్రశేఖర్, గోవిందరాజు, బాలాజీ, మాధవ, సీఆర్పీ ఉర్మాన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.